## నవోదయలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**వర్గల్, జూన్ 5 (ప్రభాతవార్త):** వర్గల్‌లోని జవహర్ నవోదయ విద్యా లయంలో 2026-27 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశం కొరకు ప్రవేశ ఎంపిక పరీక్షకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని నవోదయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరు లతో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ఉండాలని, 2014 మే 1వ తేదీ నుండి 2016 జూలై 31 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుని సంతకంతో కూడిన ధృవపత్రం, ఫోటోతో ఏదైనా ఇంటర్నెట్ సెంటర్‌లో లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జూలై 29వ తేదీ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని, ప్రవేశ పరీక్ష డిసెంబర్ 13వ తేదీ రెండవ శనివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి మెదక్ జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## 108 అంబులెన్స్‌లో ఆడ శిశువుకు జన్మనిచ్చిన మహిళ

**పాపన్నపేట, జూన్ 5, ప్రభాతవార్త :** అంబులెన్స్ లో ఓ మహిళ ప్రసవించిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది.సిబ్బంది పేర్కొన్న వివరాలు...మండల పరిధి కొడుపాక గ్రామానికి చెందిన దీపిక బుధవారం అర్ధ రాత్రి ఒంటి గంట ప్రాంతంలో పురిటి నొప్పులు రావడంతో 108 వాహనానికి సమాచారం అందించారు. ప్రసవం కోసం మెదక్ మాతా శిశు సంరక్షణ ఆస్పత్రికి తరలిస్తుండగా నాగ్సానిపల్లి శివారులోకి రాగానే ప్రసవం జరిగి ఆడబిడ్డ జన్మించింది.అనంతరం ఈఎంటీ సతీష్, పైలట్ దుర్గాప్రసాద్ లు వారికి అవసరమైన సేవలు అందించి ఆస్పత్రిలో చేర్పించారు.


ఆడశిశువుకు జన్మనిచ్చిన తల్లి


ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహిస్తున్న జిల్లా అధికారులు

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి

### డిపీవో యాదయ్య, ఆర్డీఓ రమాదేవి

**పెద్దశంకరంపేట, జూన్ 5, (ప్రభాతవార్త) :** మెదక్ జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషిచేస్తామని డీపీఓ యాదయ్య, ఆర్డీఓ రమాదేవి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో 58, 59, జీఓ ద్వారా భూముల ఆక్రమణ గురువుతున్నాయని ఫిర్యాదు అందడంతో వారు పెద్దశంకరం పేటలోని సర్వేనంబర్లు 1, 238లో నిర్మాణాలను పరిశీలించారు. గతం లో మండలంలో 20 దరఖాస్తులు రాగా 11 అప్రూవ్ కాగా మిగతావాటి లో ఎలాంటినిర్మాణాలు లేవన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులతో కలిసి జాయింట్ సర్వే చేస్తున్నామని, నివేదికను కలెక్టర్కు సమర్పిస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్లు నిర్మిస్తే చర్యలు తప్పవని డీపీఓ హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎల్పీఓ సురేష్ బాబు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇన్‌ఛార్జ్ ఎండీఓ షాకీర్‌అలీ, సర్వేయర్ నాగరాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

### డిఆర్ఓ పద్మజారాణి


ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఓ పద్మజారాణి

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు పర్యావరణ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్(స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం కలె క్టరేట్ మీటింగ్ హాల్లో నిర్వహించిన సమావేశంలో డిఆర్ఓ పద్మజారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఈ సంవత్సరం థీమ్ అయినటు వంటి ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ పట్ల అందరికీ అవగాహన అవసరం అని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయలైనటువంటి స్టీలు, జ్యూట్ బ్యాగులు,బట్ట సంచులను వాడి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యంకావాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ గీత, గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకట నాగేంద్ర సతీష్ కుమార్, కొంకా రాజేశ్వర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షించాలని డిఆర్ఓ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆన్లైన్ వేదికగా నిర్వహించినటువంటి పెయింటింగ్ మరియు వ్యాసరచన పోటీలకు సంబంధించినటువంటి బహుమతులను అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, ఎన్ జి ఓ జిల్లా సమన్వయ కర్త మాధవ రెడ్డి వివిధ పరిశ్రమల నుండి వచ్చిన ఉద్యోగులు,పీసీబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**సిద్దిపేట అర్బన్, జూన్ 5,ప్రభాతవార్త :** మండలపరిధిలోని మిట్టపల్లి సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో పలు గ్రూపులలో చేరడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత తెలి పారు. గురువారం ఆమె మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్ పాస్‌అయిన మహిళా విద్యార్థులు డిగ్రీలో దరఖాస్తు చేసు కోవడానికి అర్హులని తెలిపారు. బీఎస్సీ(ఎంఎస్‌సిఎస్), బీఎస్సీ(ఎంపీసీ/ఎంపి సీఎస్), బీఎస్సీ(బిజెడ్‌సి), బిఎస్సీ(ఎంజెడ్‌సి) బీకాం(సిఎ), బీకాం (జనరల్) బిఎ(హెచ్ఈపి) కోర్సులలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివ రించారు. టెన్త్, ఇంటర్ మెమో, 2025 జనవరి తర్వాత పొందిన ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, 5 పాస్ ఫోర్టు సైజ్ ఫోటోలు,ఆధార్ జిరాక్స్, ఇంటర్ టిసిపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈనెల 23లోగా నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## జానకంపేట, వడక్ పల్లి గ్రామాలు అమీన్‌పూర్ మున్సిపాలిటీలో విలీనం

### రెండు గ్రామాల రికార్డులను స్వాధీనం చేసుకున్న మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి

**అమీన్‌పూర్, జూన్ 5 ప్రభాతవార్త :** అమీన్‌పూర్ మండలంలో మిగి లిన రెండు జానకంపేట, వడక్‌పల్లి గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం అయ్యాయి. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో కలిసి జానకం పేట, వడక్‌పల్లి గ్రామాల రికార్డులను స్వాధీనం చేసుకున్న మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, అమీన్‌పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామ పంచాయతీలో ఆరు గ్రామ పంచాయతీలో అమీన్ మున్సిపాలిటీలో విలీ నం కాగా, మిగిలిన రెండు గ్రామాలు జానకంపేట,వడక్ పల్లి విలీనం కాకపోవడంతో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మండలంలో మిగిలిన జానకంపేట,వడక్ పల్లి అమీన్ పూర్ మున్సిపాలిటీగా చేర్చాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానం కిషోర్ ను జనవరిలో స్థానిక నాయకులతో కలిసి కోరారు.దీనికిగాను సానుకూలంగా స్పందించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌సెక్రటరీ దానం కిషోర్ సానుకూలం గా స్పందించి రెండు గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేశారు.ఈ సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి ,డిఈఈ, ఏఈ,టిపిఓ ఎంపీఓ తో కలిసి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి,అధికారులు

# నేటి నుంచి హుస్నాబాద్‌లో రైతు మహోత్సవం

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మనుచౌదరి.. రైతుల అవగాహన కోసం 134 స్టాల్స్ ఏర్పాటు

**హుస్నాబాద్ రూరల్, జూన్ 5,ప్రభాతవార్త :** సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయం ఎలాచేయాలో రైతులకు తెలియజేయాలనే హుస్నా బాద్ మార్కెట్ యార్డులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మూడు రోజుల పాటు రైతు మహోత్సవం నిర్వహిం చడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి తెలిపారు. తెలంగాణ రైతు మహోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను గురువారం అధి కారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6,7,8వ తేదీలలో మూడు రోజుల పాటు రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయం, వాణిజ్య పంటలు, ఆయిల్‌ఫాం, వ్యవసాయ రంగంలో నూతన విధానాలను తెలియజేయడం జరుగుతుంద న్నారు. జిల్లా నుంచి కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి సుమారు 10 వేల మంది రైతులు బస్సుల లో తీసుకరావడంజరుగుతుందన్నారు.కార్యక్రమం లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ యూనివర్సిటీ ప్రొఫె సర్లు, వ్యవసాయ కంపెనీల ప్రతినిధులు, హార్టిక ల్చర్, సెరికల్చర్, పశుసంవర్ధకశాఖ అధికారులు హాజ రవుతారని వివరించారు. రైతు మహోత్సవానికి వచ్చే రైతులకు అవగాహన కల్పించడానికి 134 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి అరగంటకు ఒకసారి ప్రత్యేక వర్క్‌షాప్‌లను నిర్వ హిస్తామని తెలిపారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిలాన్లకలెక్టర్ మను చౌదరి

కార్యక్రమానికి వచ్చే రైతులకు భోజన వసతి, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ రామ్మూర్తి, ఎసిపి సదానందం, సింగిల్ విండో డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

**హాజరు కానున్న ముగ్గురు మంత్రులు**

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మూడురోజులపాటు నిర్వహించే రైతు మహోత్సవం మొదటిరోజు కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లు హాజరువుతున్నారు.


మంత్రి కొండా సురేఖ నుంచి అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్

## అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్

**గజ్వేల్, జూన్ 5 (ప్రభాతవార్త):** కాలుష్య నియంత్రణ మండలి తెలంగాణ బోర్డ్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డుకు ఎంపికచేయగా, గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్క రించుకొని సనత్‌నగర్‌లోని టిజిపిసిబి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్ర మంలో తెలంగాణ పర్యావరణం,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నుంచి మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య అవార్డును అందుకున్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### అదనపు కలెక్టర్ నగేష్

**అల్లాదుర్గం, జూన్ 5, ప్రభాతవార్త:** భూ భారతి రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, రైతులు సద్వినియోగం చేసు కోవాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. మండల పరిధిలోని సీతా నగర్‌లో గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో నగేష్ పాల్గొని రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరించి ప్రసంగించారు. అందిన ధరఖాస్తులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి నిర్ణీత గడువులోగా సమస్యలను అధికారులు పరిష్కరిస్తాన్నారు.

**మొక్కలు నాటిన అదనపు కలెక్టర్...**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని సీతానగర్‌లో అదనపు కలెక్టర్ నగేష్ మొక్కలు నాటారు. పర్యవరణ పరిరక్ష ణకు ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఎంపిడిఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ నగేష్


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ (చిత్రంలో ఎంపి, ఎమ్మెల్యే)

## ప్రతి పిల్లోడు విద్యను అందుకునేలా చూడాలి

### -తల్లిదండ్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన

**జహీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:**

ప్రతి పిల్లవాడు విద్యను అందుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలని రవాణ శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సంగా రెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ శివారులోని పస్తాపూర్‌లో పల్లవి పాఠశాలకు ఎంపి సురేష్ కుమార్‌శెట్కార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్య లేని వాడు వింత పశువు అన్న సామేత వందశాతం నిజం అని అందుకు ప్రతి ఒక్కరు విద్యను అందుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధా న్యత ఇస్తోందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసిని లాభాలబాటలో పయనించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తున్నమ న్నారు. మహిళా సంఘాలకు 150 బస్సులను అందించామని, మహిళలు అందు కున్న బస్సులను ఆర్టీసిలో అద్దెకు ఇచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకునానమన్నారు. మహిళల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. పిఎం డ్రైవ్ యువజన కింద 500 ఎలక్ట్రికల్ బస్సులు వచ్చా యని త్వరలోనే 2800 ఎలక్ట్రికల్ బస్సులను రానున్నాయని పేర్కొన్నారు. జహీరాబాద్ డిపోకు త్వరలోనే ఏసి బస్సును అందిస్తామని వివరించారు. సమావేశంలో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, సెట్విన్ చైర్మణ్ ఎన్ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, రామలింగారెడ్డి, అశోక్ అప్పారావు, నరేష్‌గౌడ్, సిద్దలింగయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**సిద్దిపేట అర్బన్, జూన్ 5,ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన నిరుపేద వధువు వివాహానిమిత్తం గురువారం 37వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మిఅనంద్ చేతుల మీదుగా పుస్తెమట్టెలు అందజేశారు. భవిష్యత్‌లో నిరుపేద కుటుంబాలకు చెందిన నూతన వధువులకు పుస్తెమట్టెలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్యాదరి భూమలింగం, గ్యాదరి మధు, తండ నవీన్, బత్తుల పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 5, ప్రభాతవార్త :**

సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీడియో సమావేశహాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహణపై రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ రేపు బడిబాట కార్యక్రమంపై పంచాయతీ సెక్రెటరీ, ఉపాధ్యాయుల సమన్వయంతో గ్రామసభలు నిర్వ హించి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అలాగే అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు ఈ గ్రామసభలో పాలుపంచుకునేలా చూడాలన్నారు. ప్రతి, బాల, బాలికలు పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడిబాట నిర్వహించాలని, జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించ డం జరుగుతుందని చెప్పారు. పాఠశాలల్లో బాల బాలికల విద్యార్థినుల డ్రాప్‌ఔట్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బడిబాట కార్యక్రమం లో పాఠశాలలో బాలికల నమోదు శాతం పెంపొం దించడంపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో మరుగుదొడ్ల వినియోగంలో ఉండాలి బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

బాలికలు ఎక్కడా డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడి బాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బాలికల బాలికలు పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేల వారి తల్లి దండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికలపై శ్రద్ధవహిస్తూ వారు చదువు కొనసాగిం చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యద ర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వ యం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు ఉంటే చర్యలు తీసుకోవాలని, పిల్లలు పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జూన్ 8 నుంచి జూన్ 10 వరకు 3 రోజులపాటు ఇంటింటికి తిరిగి పిల్లలు పాఠశాలలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి ప్రతి గ్రామంలో గ్రామ రిజిస్టర్లు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. జూన్ 6న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి బడిబాట కార్యక్రమంలో జరిగిన పురోగతిని చర్చించాలని, జూన్ 7 ఇంటింటికి బడిబాట, జూన్ 11 న పాఠ శాలకు సంబంధించిన వారితో సమావేశం నిర్వ హించి విద్యార్థులందరినీ నేర్చుకోవాలి 12 తేదీ బడి ప్రారంభం గొప్పగా నిర్వహించాలని సూచించారు. 13 నుండి 15వ తేదీ వరకూ ప్రాథమిక విద్యార్థు లకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వ హించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. జూన్ 16న బాలికల విద్యా ప్రాముఖ్యతను వివరించాలని జూన్ 18న ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానల్ ద్వారా డిజిటల్ విద్యాబోధన విద్యార్థు లకు ప్రారంభించాలని, విద్యార్థులచే మొక్కలు నాటించాలని,జూన్ 19న క్రీడాపోటీలు నిర్వహించా లని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మాధవి,, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.


రెవెన్యూ సదస్సును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

## భూసమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**హుస్నాబాద్ రూరల్, జూన్ 5,ప్రభాతవార్త :** భూ సమస్య కలిగిన ప్రతి ఒక్కరూ గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సూచిం చారు. హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామపంచాయతీ కార్యా లయంలో గురువారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 20 వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సు లను భూసమస్యలుఉన్న ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్య ఉన్న వారు ఆధైర్యపడవొద్దని..నూతన ఆర్ఓఆర్ చట్టంలో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ రామ్మూర్తి, తహశీల్దార్ పాల్గొన్నారు.

**రేషన్ షాపును పరిశీలించిన జిల్లా కలెక్టర్**

మహమ్మదాపూర్ గ్రామంలోగల చౌక ధర దుకాణంలో రేషన్ కార్డు వినియోగాదారులకు మూడు నెలలకుగాను ఒకేసారి పంపిణీ చేస్తున్న సన్న బియ్యంను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి పరిశీలించారు. జూన్. జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న బియ్యం రేషన్ దుకాణాలలో ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈనెల 30 వరకు బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి హేమలత


మొక్కలు నాటుతున్న న్యాయమూర్తి ఎం. హేమలత తదితరులు

**నర్సాపూర్ జూన్ 5, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జూనియర్ సివిల్ జడ్జ్, నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ న్యాయమూర్తి ఎం.హేమలత సూచించారు. గురువారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యా వరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ కోర్టులో హేమలత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే తమ తమ పుట్టిన రోజున శుభకార్యాలు జరిగినప్పుడు మొక్కలు నాటాలన్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ మాట్లాడుతూ మొక్కలు నాటి యావత్ మానవాళికి ఆక్సిజన్ ప్రసాదించి ఆరోగ్యవంత మైన జీవితం కొనసాగించడానికి యువతి యువకులు మొక్కలు నాటాల న్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ముజీబ్ హైమద్, సీనియర్ న్యాయవాది ఎండి ఇక్బాల్ అలీజాఫర్, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ శర్మ, జాట్రోత్ రవి నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి ,వెంకటేష్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, ఎక్సైజ్ కానిస్టేబుల్ చామంతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారిగా శ్రీధర్‌రెడ్డి


ఆలయాధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ రెడ్డి

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 5, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా అక్బర్‌పేటభూంపల్లి మండలపరిధిలోని కుడవెల్లి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా శ్రీధరరెడ్డి గురువారం ఛార్జ్ తీసుకున్నారు. విశ్వ నాథశర్మ 2019 నుండి 2025 మే 31 వరకు కార్యనిర్వహణ అధికారిగా వారి బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొందారు. నూతన కార్యనిర్వహణాధికారికి ఆలయ పురోహితులు వేద మంత్రాలతో స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యనిర్వహణాధికారి విశ్వనాథ శర్మ, పురోహితులు సంకేత్ శర్మ, జంగం రాజు, ఆలయాధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సిడిసి చైర్మన్ భూమిపూజ

**సదాశివపేట, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గురువారం సిడిసి చైర్మన్ గడిల రామ్‌రెడ్డి భూమిపూజ నిర్వహించి ఇండ్ల పనులకు శ్రీకారం చుట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె.లక్ష్మి, గృహ నిర్మాణ శాఖ డిఈ మాధవరెడ్డి, ఏఈ రేష్మ, గ్రామ ప్రత్యేక అధికారి సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, గ్రామ అధ్యక్షులు ఎన్ జగదీష్, ఉపాధ్యక్షులు కె రాజ్‌కుమార్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు యం విష్ణుకుమార్, గ్రామ యూత్ అధ్యక్షులుఎన్ బుచ్చిరాములు, బూత్ అధ్యక్షులు మల్లేశం, ఇందిరమ్మ కమిటి బాధ్యులు ఎన్ మొగులయ్య, నవీన్‌కుమార్, పి జైరాములు, చిట్టు గౌడ్, వెంకటాపూర్ తదితరులుపాల్గొన్నారు.

## అసోసియేట్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**అత్తాపూర్ జూన్5,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ బోధనేతర సిబ్బంది ఎన్నికల్లో అసోసియేట్ అధ్యక్షుడిగా గెలుపొందిన రాజును కిస్మత్‌పూర్ రాఘవేంద్ర కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బిస కరుణాకర్ రెడ్డి**



**కేశంపేట జూన్ 5 ప్రభాతవార్త :** మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిస కరుణాకర్ రెడ్డి అన్నారు ప్రపంచ వన మహోత్సవం సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రకృతిని కాపాడేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు కరుణాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి తో పాటు , పంచాయతీ కార్యదర్శి అవినాష్ గౌడ్, గ్రామస్తులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, నిరంజన్, తిరుపతి రెడ్డి ,ముకుంద రెడ్డి, పోగుల నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ పోగుల యాదయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుల సంస్మరణదినోత్సవం



**యాచారం, జూన్5, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో చిన్ననాటి మిత్రుని జ్ఞాపకాలు స్మరిస్తూ 16 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారిని స్మరిస్తూ నివాళులర్పించారు. మిత్రులను స్మరిస్తూ బుధవారం రాత్రి సంతాపం తెలిపారు. జెనిగే మల్లేష్, బైకని మల్లేష్ ఇద్దరు విద్యార్థి దశ నుండే ఉద్యమాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నిరు పేద యువకులకు అండగా నిలిచి మంచి పేరు పొంది నంది వనపర్తి గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారు. అనుకోకుండా ఒక దురదృష్టకరమైన సంఘటన జరగడం గ్రామాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. మిత్రులను నుండి దూరమై 16 సంవత్సరాలు అవుతుందని ఇంకా మీ జ్ఞాపకాలు మర్చిపోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం లక్ష్మణ్, జెనిగె వెంకటేష్, సాయి, సంతోష్, బీరప్ప, మధుకర్,రాజు పాల్గొన్నారు

## ముచ్చింతల.నర్కుడ గ్రామాన్ని సందర్శించిన బీహార్ సర్పంచుల బృందం



**శంషాబాద్. జూన్ 5. ప్రభాతవార్త :** బీహార్ రాష్ట్రానికి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల బృందం గురువారం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామపంచాయతీని సందర్శించింది. బీహార్ రాష్ట్రానికి చెందిన సర్పంచుల బృందం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థలో శిక్షణ నిమిత్తం విచ్చేసి శంషాబాద్ మండలంలోని ముచ్చింతల. నర్కూడ గ్రామపంచాయతీలను సందర్శించారు. ముచ్చింతల. నర్కుడ గ్రామాన్ని సందర్శించగా పంచాయతీరాజ్ అధికారులతో పాటు ముచ్చింతల మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య. నరు కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వారికి క్లుప్తంగా వివరించారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనం, సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్డీ ప్రోగ్రాం డైరెక్టర్ అరుణ జయమణి. అంగన్వాడీ టీచర్లు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే ఆర్‌యుబి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

**అల్వాల్, జూన్ 5 ప్రభాతవార్త:** తుర్కపల్లి రైల్వే గేటు వద్ద ఏర్పాటు చేయనున్న ఆర్‌యుబి పనులకు సంబంధించిన వివిధ శాఖలు అధికార యంత్రాంగంతో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమీక్ష చేయడం జరిగింది. ఆర్‌యుబి పనులు త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రికల్, ప్రాజెక్టు విభాగం నుంచి ఎన్ఓసిలు రానందున దానిపై దృష్టి సారించాలని నిర్ణయించారు. ప్రజలు ఉపయోగార్థం చేపట్టనున్న ఆర్‌యుబికి స్థానిక ప్రజానీకం సహకరించాలని ఆయన కోరారు. రైల్వే విభాగం పనులను త్వరిగతిన పూర్తి చేయడానికి సంసిద్ధంగా ఉందని ఇందుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. పనులు ప్రారంభోత్సవానికి సంబంధించి చిన్నపాటి అడ్డంకులు ఉన్నా తొలిగిపోతాయని తెలిపారు. దశాబ్దాలు కాలంగా ఉన్న ప్రజాకాంక్ష నెరవేనున్నదని తెలిపారు. ప్రాజెక్టు అధికారి హుస్సేన్ రెడ్డి, ఎస్ఇ రవి ప్రకాష్, ఈఈ శ్రీ కాంతి, డిఇ రఘు, ఎఇ రవళిలుతో ఎమ్మెల్యే పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిటి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ నేతలు డోలి రమేష్, అనీల్ కిషోర్, శోభన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : వైష్ణవి యాదవ్

**అడ్డగుట్ట,జూన్ 5 ప్రభాతవార్త:** పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకు రాలు చిర్రబోయిన వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు.

## ధర్మకర్తలు ఆలయాల అభివృద్ధికి పాటుపడాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



సికింద్రాబాద్ గణేష్ దేవాలయం ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,జూన్ 5 ప్రభాతవార్త:** ధర్మకర్తలు ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గణపతి దేవాలయం నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేవాలయాల పాలక మండలి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలన్నారు. కంటోన్మెంట్‌లోని ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు.

**ఆలయ చైర్మన్‌గా ప్రభాకర్ యాదవ్ . . .**

శ్రీ గణేష్ దేవాలయం చైర్మన్‌గా ప్రభాకర్ యాదవ్ (అరవింద్), ధర్మకర్తలుగా నరేందర్ యాదవ్, జాజుల అంజనేయులు, ప్రభాకర్, నాగులపల్లి మల్లేశ్, వి.సంతోష్, శ్రీరామ్,సాయికుమార్, బట్టు బిక్షపతి, నందికంటి నాగమణి, ఎస్.నరేందర్, వేణుగోపాల్ చారి, బి.అనీల్ యాదవ్, వందన, మాణిక్య ప్రభు, వంగ నరేశ్‌లు ఎంపికైనట్లు దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అంజని దేవి, ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్ యాదవ్, బద్రి యాదవ్,వైష్ణవి యాదవ్, నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి : పవన్‌కుమార్ గౌడ్



పవన్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్‌టీసీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్, కమిటీ సభ్యులు.

**సికింద్రాబాద్, జూన్ 5 ప్రభాతవార్త:** ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభను ఈ నెల 24వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించ నున్నట్లు ఆర్‌టీసీ హైదరాబాద్ రీజినల్ గౌరవ అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఈ సమావేశ నిర్వహణపై సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య ప్రధాన కార్యదర్శి నిరంజన్, కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ నెల 24న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2గంటలకు జరిగే మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఇలాయ్యా, ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్, ఆర్‌టీసీ ఉన్నతాధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ మహాసభలో ఆర్‌టీసీలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల ప్రమోషన్ విషయంలో చూపిస్తున్న వివక్షత, ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ఆర్ఎం స్థాయి అధికారితో జరగాల్సిన జాయింట్ మీటింగ్ నిర్వహించడంలో అలక్ష్యం వహించడం, బీసీ ఆరాధ్య దైవమైనా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం అమలులో పక్షపాతం లాంటి పలు సమస్యల పై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తమి అయన వివిరించారు. తమ హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ మహా సభ రాష్ట్రంలోని అన్ని బస్ డిపోలలో ఉన్న బీసీ ఉద్యోగులు స్వచ్ఛందగా తరలి రావాలని పవన్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముఖ్య సలహాదరు ఈఎస్ చారి, ప్రచార కార్యక్రమల చైర్మన్ సంపత్, యాదవ హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాధం బాలరాజ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## రైతును భూజానికెత్తుకున్న రచయిత లక్ష్మారెడ్డి : ఏనుగు నరసింహారెడ్డి



నేటిమాట గ్రంథావిష్కరణ కావిస్తున్న హైమవతిభీమన్న, నరసింహారెడ్డి, సూర్యప్రకాష్, బాలాచారి, రమణకుమార్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, జూన్ 5 ప్రభాతవార్త :** ఎన్నో కష్టనష్టాలకు, సమస్యలకోర్చి పంటలు పండించి ప్రపంచంలోని మానవాళి, జీవరాసులకు భుక్తికల్గిస్తున్న రైతును పట్టించుకోని నేటి సమాజంలో ప్రముఖ రచయిత, పాఠశాల విద్యాశాఖ మాజీ ఆదనపు సంచాలకుడు, దర్పణం సాహిత్య వేదిక కార్యదర్శి పసుల లక్ష్మారెడ్డి తన నేటిమాట గ్రంథంలో రైతును భుజానికెత్తుకోవడం ఎంతో విశేషం, ప్రాధాన్యతను సంతరించుకొందని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శి, ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ శాసనమండలి అధ్యక్షుల వ్యక్తిగత కార్యదర్శి డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. కవిత్వం ఊహాశక్తి ప్రకటననేనని, కవికి ప్రతిభ, అభ్యాసం ఉండాలన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో, దర్పణం సాహిత్య వేదిక నిర్వహణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. రాయారావు సూర్యప్రకాష్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త, కళారత్న హైమవతి భీమన్న పసుల లక్ష్మారెడ్డి రచించిన నేటిమాట గ్రంథాన్ని ముఖ్యఅతిథి డా. ఏనుగు నరసింహారెడ్డి, సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, సిహెచ్.రమణకుమార్, ఆచార్య టి.గౌరీశంకర్ తదితరులతో కలిసి ఆవిష్కరించి రచయితను ప్రశంసించారు. ప్రముఖ కవి ముదిగొండి సంతోష్ గ్రంథ పరిచయం కావించగా, సంస్థ ఉపాధ్యక్షుడు రామకృష్ణ చంద్రమౌళి సమన్వయకర్తగా వ్యవహించారు. సంస్థ కార్యదర్శి గుండం మోహన్‌రెడ్డి వందన సమర్పణతో సభ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## కాలుష్యరహిత నగరంగా నగరాన్ని అభివృద్ధి చేయాలి

**-పర్యావరణవేత్త డాక్టర్ లుబ్నా సర్వత్**



హైదరాబాద్ సిటిజెన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ భూగోళాన్ని ప్రదర్శిస్తున్న నాయకులు

**ముషీరాబాద్, జూన్5, ప్రభాతవార్త:** కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ లుబ్నా సర్వత్ సూచించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సిటిజెన్స్ ఫోరం ఆధ్వర్యంలో హెచ్‌సిఎఫ్ ప్రధాన కార్యదర్శి కే.వీరయ్య అధ్యక్షతన ట్యాంక్‌బండ్‌పై కాలుష్యాన్ని అరికట్టాలి, పర్యావరణాన్ని కాపాడాలంటూ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా 7 అడుగుల వ్యాసం గల గ్లోబులో ప్లాస్టిక్ వ్యర్థాలు వేసి, భూగోళం మొత్తం ప్లాస్టిక్‌తో నిండి పోయిందని, భూగోళాన్ని కాపాడుకోవాలని తెలియచేస్తూ ప్లాస్టిక్ భూగోళాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై డాక్టర్ లుబ్నా మాట్లాడుతూ కాలుష్య ప్రమాదం ప్రపంచ మానవాళి మనుగడకే ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో చెరువులను కాపాడుకోవాలని, చెట్ల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కాలుష్య నివారణకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక వేత్త డాక్టర్ జయసూర్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం రోజు రోజుకు పెరిగిపోతోందని, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం మనందరిపైనా ఉందని అన్నారు. కే.వీరయ్య మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దటమే హెచ్‌సిఎఫ్ ఉద్దేశ్యమని అన్నారు. నగరంలో రోజు రోజుకు కాలుష్యం పెరిగిపోతోందని, ఢిల్లీ తర్వాత అంతటి ప్రమాద పరిస్థితుల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎఫ్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, మల్లం రమేష్, మోహన్‌నాయుడు, రాజమౌళి, గోపాల్, సంగీత, హస్మిత, లలిత, శ్రీవల్లి, మేఘన, సైదులు, నర్సింగరావు, మోహన్, రఘు, రమేష్, రాములు పాల్గొన్నారు.

### తుకారాంగేట్‌లో టిబి ముక్త్ భారత్ అభియాన్ శిబిరం

**కంటోన్మెంట్,జూన్ 5 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి టీబి ముక్త్ భారత్ అబియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం తుకారాంగేట్‌లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని అడ్డగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీబి వ్యాధి పట్ల అవగాహన, చికిత్సకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. ఈ శిబిరంలో 80 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి 18 మంది రోగులకు తెమడ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబి విభాగం సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్ వైజర్లు సి.వి.ఎన్.రాజు, సుబ్బారావ్,శాంతి పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయంలో తెలుగు మహాసభల గ్రంథాలపై ప్రత్యేక రాయితీ

**న- రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు**

**నాంపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని పుస్తక విక్రయ కేంద్రంలో 2012 డిసెంబరులో జరిగిన నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు సందర్భంగా తెలుగు సాహితీ ప్రముఖులపై, వివిధ సాహిత్యాంశాలపై ప్రత్యేకం ప్రచురించిన 69 లఘుగ్రంథాల అమ్మకంపై ప్రత్యేక రాయితీని ఇవ్వనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు ప్రకటించినట్లు విశ్వవిద్యాలయం ప్రజాసంబంధాల అధికారి బి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తిరుపతిలో జరిగిన ఈ మహాసభల సందర్భంగా ప్రభుత్వం ప్రచురించిన నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు-తిరుపతి 2012 ప్రత్యేకం సంచికపై 50శాతం రాయితీతో విక్రయించేందుకు విశ్వవిద్యాలయ ప్రచురణ విభాగంలో అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.

### ముగిసిన వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు



వివేకానందనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్.

**యూసుఫ్‌గూడ, జూన్ 5, ప్రభాతవార్త :** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానందనగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. 4రోజుల పాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అశీస్సులు పొందారు. గురువారం ఉదయం నుంచే నిత్యారాధన, సేవాకాలం, ద్వారాతోరణ ధ్వజ కుంభారాధనలు, బలిహరణం, సుదర్శన హోమం, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, తదితర పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల్లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్‌యాదవ్, ఆలయ అధ్యక్షులు కాయితీ యాదవరెడ్డి, సిరికి శ్రీనువాస్, బి కాంగ్రెస్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొయినుద్దీన్, నర్సింహయాదవ్, దేవరింటి మస్తాన్‌రెడ్డి, కనకయ్య ముదిరాజ్, శ్రీనువాసరెడ్డి, రవిముదిరాజ్, సతీష్‌రెడ్డి, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## బోరబండ మైనార్టీ అధ్యక్షులు సర్దార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు.

**యూసుఫ్‌గూడ, జూన్ 5, ప్రభాతవవార్తా** నిరుపేదలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనితీరు ఉందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బోరబండ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీసెల్ అధ్యక్షులు సర్దార్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాడ సానుభూతని తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని ఏదైనా ఇబ్బంది ఉన్న తనను సంప్రదించాలని వారికి భరోసా ఇచ్చారు. సర్దార్ తాను కట్టుకున్న చిన్న ఇళ్ళను కూడా కూల్చే చేసేందుకు నానా రకాలుగా వేదించడం వలన తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సర్దార్ కుటుంబం ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉందని రాక్షసుల్లా పీడించే కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉందని దయచేసి ఎవరు కూడా ఇలాంటి అగాత్యాలకు పాల్పడ వద్దని ధైర్యంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

### నంగారా భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి తెలంగాణ అధ్యక్షుడిగా అజ్మీరా పూల్‌సింగ్ నాయక్



పూల్‌సింగ్‌నాయక్‌కు నియామకపత్రం ఇస్తున్న శ్రీనివాస్ నాయక్, గణేష్‌నాయక్, వెంకట్‌బంజారా తదితరులు

**హైదరాబాద్, జూన్ 5,ప్రభాతవార్త:** నంగారా భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా అజ్మీరా పూల్‌సింగ్ నాయక్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షులు ముదావత్ శ్రీనివాస్‌నాయక్ పూల్‌సింగ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గణేష్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు వెంకట్ బంజారాలు పాల్గొన్నారు.

**నూతనంగా ఎన్నికైన కమిటీ..**

రాష్ట్ర అధ్యక్షుడు-అజ్మీరా పూల్‌సింగ్ నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులు -భూక్యాసంతోష్‌నాయక్, రాష్ట్ర ఇంచార్జ్ రంజిత్ నాయక్, కన్వీనర్ -కాట్రావత్ రాజు నాయక్, కోకన్వీనర్ పరుశురాం నాయక్, ప్రధాన కార్యదర్శులు ఆజ్మీర వెంకట్ నాయక్, శ్రీనా నాయక్, జలంధర్‌నాయక్, సురేష్ నాయక్, బాలు నాయక్, జైపాల్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, గోపాల్ , రాజు నాయక్, హరి నాయక్, రాష్ట్ర కార్యదర్శులు భూక్యా మోహన్, సంతుల్య నాయక్ లు ఎన్నికయ్యారు. అలాగే మహిళా విభాగం అధ్యక్షులుగా సుశీంబాయి, ప్రధాన కార్యదర్శులుగా అనితా బాయి, దేవిబాయిలు ఎన్నికయ్యారు. అలాగే యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా రవినాయక్, ప్రధాన కార్యదర్శిగా రమావత్ చిరంజీవిలు ఎన్నికయ్యారు.

## పెండింగ్ పనులు వేగవంతం చేస్తాం

**-జోనల్ కమిషనర్ హేమంత్**



మాదాపూర్‌లోని పలుప్రాంతాలలో పర్యటించిన జోనల్ కమిషన్ హేమంత్, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, జూన్ 5 ప్రభాతవార్త** పెండింగ్ పనులను వేగవంతంగా చేస్తామని, మాదాపూర్ డివిజన్‌లో నెలకున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికాబద్దంగా పనిచేస్తున్నామని శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కమిషనర్ హేమంత్ బోర్కడే అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్, ఆదిత్యనగర్, సుభాష్ చంద్రబోస్, ఇజ్జత్ నగర్‌కాలనీ, బిక్షపతినగర్‌లలో చేపట్టాల్సిన పనులపై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, స్థానిక కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా కాకతీయ హిల్స్‌లో సీసీరోడ్డు, ఆదిత్యనగర్, సుభాష్ చంద్రబోస్, ఇజ్జత్‌నగర్, బిక్షపతినగర్‌లోని శ్మశాన వాటికలో చేట్టాల్సిన పలు అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ అధికారులు, కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే మాట్లాడుతూ.. మాదాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో జోనల్ అధికా రులు, సర్కిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ విఫలమై వ్యక్తి ఆత్మహత్య..

**పేట్ బషీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త** ప్రేమ విఫలమై మనస్తాపంచేంది ఓ వ్యక్తి ఊరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అస్సాం మల్లె గూడెం మండలం సింగయ్య గ్రామానికి చెందిన రాజీబ్ బోడ (41) బ్రతుకు తెరువు కోసం హైదరాబాద్‌కు వలస వచ్చి కుత్బుల్లాపూర్ వెన్నెలగడ్డలో 11 సంవత్సరాలుగా ఉంటూ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఓ అమ్మాయిని ప్రేమించాడు. అతనికి గతంలో పెళ్లి విడాకులైనట్టు తెలుసుకున్న ఆ అమ్మాయి అతన్ని నిరాకరించడంతో మనస్థాపం చెంది తను ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా శాంతి కళ్యాణం, గజ వాహనంపై శ్రీవారి ఊరేగింపు



డా.కె.లక్ష్మణ్‌కు శ్రీవారి జ్ఞాపికను బహుకరిస్తున్న డోనర్ త్రినాథ్‌బాబు

**సైఫాబాద్, జూన్ 5 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 8 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు గజ వాహనంపై పురవీధుల్లో అంగరంగ వైభవంగా అద్భుతంగా జరింది. అనంతరం శాంతి కళ్యాణం మహోత్సవం, సాయంత్రం 6 గంటలకు దేవాలయం ప్రాంగణంలో సహస్రదీపాలంకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాత్రి 8 గంటలకు గరుడ వాహనంపై పురవీధుల్లో శ్రీవారి ఊరేగింపు జరిగింది. ఈ భక్తి కార్యక్రమాల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలు సందర్భంగా జరిగిన శాంతి కళ్యాణంలో రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబిసి జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్, ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్‌బిస్వా, కాంగ్రెస్ పార్టీ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి డా.సి.రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు అశ్వీరచనాలు అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల డోనర్ త్రినాథ్‌బాబు వారికి శ్రీవారి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఎఇవో యు.రమేష్, అధికారులు శ్రీనివాస్ ప్రభు, శ్రీనివాస మణికంఠ, నిరజ, లక్ష్మీపతి, టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయ లక్ష్మి, ప్రతినిధి హరినాథ్, శ్రీవారి సేవకులు, త్రినాథ్‌బాబు సేవకులు దేవాలయం సిబ్బంది భక్తులకు విశేషమైన సేవలు అందించారు. వైదిక కార్యక్రమాలు టి.కృష్ణామాచార్యులు కంకణబట్టర్ ఆధ్వర్యంలో అజయ్‌స్వామి, వేద పండితులు, అర్చకులు నిర్వహించారు.

## లోహ విజ్ఞానంపై అద్భుత గ్రంథం ఊట్జ్ ది ఫర్గాటెన్ మెటల్‌క్రాఫ్ట్ ఆఫ్ దక్కన్



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మధుసూదనాచారి, శ్రవణ్‌కుమార్, పద్మాచారి, వెంకటరమణ, మంజుల తదితర అతిథులు

**నాంపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** ప్రపంచంలో మొట్టమొదటిసారిగా ఉక్కు నుండి ఊట్జ్ లోహాన్ని తయారు చేసిన ఘనత, నైపుణ్యం తెలంగాణ విశ్వకర్మలదేనని, ఇది లోహ విజ్ఞానంపై అద్భుత గ్రంథమని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ సభాధ్యక్షుడు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. అయితే ఈ విషయం ప్రచారం, ప్రాచుర్యంలోకి రాకపోవడం విశ్వకర్మలకు తీరని అన్యాయమని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రపంచంలో అత్యంత నాణ్యమైన కత్తుల తయారీకి ప్రధాన కేంద్రం డమాస్కస్ అయితే ఈ కత్తుల ఉత్పత్తుల తయారీకి తెలంగాణలో ఉత్పత్తి అయ్యే ఈ ఉక్కును దిగుమతి చేసుకునేదని పేర్కొన్నారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో నేషనల్ విశ్వకర్మ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనర్స్ ఆధ్వర్యంలో సంఘ కేంద్రశాఖ అధ్యక్షుడు ఎ.పద్మాచారి సభాధ్యక్షతన భవన్స్ న్యూసైన్స్ కాలేజీ ఛైర్మన్, పరిశోధకుడు డా. శ్రీపెరంబుదూర్ జైకిషన్ వ్రాసిన ఊట్జ్ ది ఫర్గాటెన్ మెటల్‌క్రాఫ్ట్ ఆఫ్ దక్కన్ గ్రంథాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.మధుసూదనాచారి విశిష్ట అతిథి ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్‌కుమార్, గౌరవ అతిథులు తంగెళ్లపల్లి రవికుమార్, డిఆర్ఓ వెంకటాచారి, వి.రఘునాథ్, ఈసిఐఎల్ శాస్త్రవేత్త సుధాకర్, కె.ఎం. కిరణ్ కుమార్, మంజుల తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. సాంస్కృతికంగా, చారిత్రికంగా ఉన్నత చరిత్ర కలిగిన తెలంగాణలో అత్యంత నాణ్యమైన ఉక్కులోహం కూడా ఉత్పత్తి చేసిందని ఆధారాలతోసహా రూపొందించిన ఈ పుస్తకం మంచి మెటల్ పరిశోధనా గ్రంథంగా స్కాలర్‌లకు, విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. దాసోజు శ్రవణ్‌కుమార్ సమాజానిక నాగరికత నేర్పిన విశ్వకర్మ బ్రాహ్మణుల గొప్పదనంపై ఈ గ్రంథంలో అద్భుతంగా రచయిత పేర్కొన్నారని ప్రశంసించారు.

## పని కోసం వచ్చి ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీ...మహిళ అరెస్టు

**తార్నాక, జూన్ 5 ప్రభాతవార్త :** పని కోసం వచ్చి ఇంట్లో నగలు దొంగలించిన ఓ మహిళను లాలాగూడ పోలీస్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం. విజయపురి కాలనీలో ఉండే వెంకటేశ్వర్లు ఈ మధ్యనే విజయపురి కాలనీలో ఒక అపార్ట్మెంట్ లోని ఫ్లాట్ ని కొనుగోలు చేసి తన కుటుంబంతో ఉంటున్నారు. అయితే వారికి ఒక ఇంటి పనిమనిషి అవసరం అని తెలుసుకొని గత నెల 31న ఇద్దరు మహిళలు వాళ్ళ ఇంటికి వెళ్లి తాము దగ్గరలోనే ఉంటామని ఇంటి పనిమనిషి కోసం చూస్తున్నారని తెలుసుకొని వచ్చామని నమ్మించారు. అది నమ్మిన వెంకటేశ్వర్లు భార్య వాళ్లని పనిలోకి తీసుకుంది అదే రోజు వారు హడావుడిన పని ముగించుకుని ఇంటికి వెళుతుండగా వెంకటేశ్వర్ల భార్య వారి యొక్క అడ్రస్, ఫోన్ నెంబర్లు అడిగినా కూడా తర్వాత ఇస్తామని దాటేసి వెళ్లిపోవడం జరిగింది. అయితే వారు వెళ్ళిపోయాక వెంకటేశ్వర్లు యొక్క భార్య బీరువాలో భద్రపరిచిన రెండు జతల బంగారు చెవి పోగులు రెండు బంగారు గొలుసులు ఒక బంగారపు ఉంగరం దొంగలించబడినవని గమనించి ఆ వచ్చిన పని వారి గురించి చుట్టుపక్కల అడిగినా ఎవరూ తమకు తెలియదని చెప్పారు. దీంతో ఆందోళనకు గురైన వెంకటేశ్వర్లు లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై లాలాగూడ ఇన్స్పెక్టర్ కె.రఘుబాబు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎన్ రామకృష్ణ ఆధ్వర్యంలో క్రైమ్ స్టాఫ్ చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాలు గాలించి కేవలం 24 గంటల్లో నిందితులను పట్టుకున్నారు. దొంగలించిన ఆభరణాలను నిందితురాల నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి నేరానికి పాల్పడిన బోయ రషీద అనే మహిళను లాలాగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ పంపడం పంపారు.

కాగా ఈమె గతంలో కూడా ఇదే తర హాలో చందానగర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో ఒక నేరం చేసిందని పోలీస్ విచారణలో తేలింది. ఈ మూలంగా అపరిచితులైన వ్యక్తులను నమ్మి పనిలోకి పెట్టుకొని మోసపోవద్దని లాలాగూడ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### బోనాల జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి



చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం అందజేస్తున్న ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు జి.రాఘవేందర్,కమిటి ప్రతినిధులు

**చార్మినార్,5 ప్రభాతవార్త :** ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతూ గురువారం చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నను కలిసి భాగ్యనగర్ బోనాల జాతర ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు అధ్యక్షులు జి.రాఘవేందర్ ఆధ్వర్యంలో కమిటి ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు అధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్ మాట్లాడుతూ పాతనగరంలో బోనాల జాతర ఉత్సవాలు జరగనున్న సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు ఎస్.పి.క్రాంతి కుమార్,బేలా అక్కన్న మాదన్న శ్రీ మహంకాళీ మందిరం కమిటి అధ్యక్షులు ప్రభా కర్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న కందకట్ల సిద్దురెడ్డి

## గజ్వేల్‌లో మొక్కలు పంపిణీ

**గజ్వేల్, జూన్ 5 (ప్రభాతవార్త):** మనం ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని కందకట్ల సిద్దురెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ఐటిసి పక్కన గల మైదానంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లక్ష మొక్కలను పంపిణీ చేసే లక్ష్యంగా పెట్టుకొని ప్రతి ఒక్కరికి మొక్కలను అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్క మొక్కను మనం పెంచుకుంటే మనకు జీవితానికి సరిపడే ఆక్సిజన్ ఇస్తుందని, ప్రతి ఒక్కరు మొక్కలను తీసుకెళ్ళి జాగ్రత్తగా పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దురెడ్డి తల్లి బుచ్చమ్మ, సతీమణి సరిత, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో మొక్కలు నాటిన బిజెపి నేతలు



నర్సాపూర్‌లో మొక్కలు నాటిన బిజెపి నాయకులు తదితరులు

**నర్సాపూర్ జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటి చెట్లుగా పెంచితే చెట్ల ద్వారా ఆక్సిజన్ ప్రాణవాయువు విడుదలై ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, మాజీ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, బిజెపి నాయకులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నిరుడు చంద్రయ్య, మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, ముజాహిద్‌ఖాన్, శ్రీకాంత్, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 5, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఎస్ఐ తౌడా సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త చింత రాజు అన్నారు. నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీలలిత పరమేశ్వరి ఇండస్ట్రీస్ రైస్‌మిల్ చుట్టు ప్రాంగణంలో అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు కూకట్పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త చింత రాజులు కలిసి 500 వందల మొక్కలు నాటారు. పెద్దచికోడ్ గ్రామానికి చెందిన ఇనుప లీలావతి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని 6వేల రూపాయలు, పండ్లు బ్రెడ్స్‌ను ఆర్థిక సహాయం చేసి ప్రతి నెల మెడిసిన్‌కు అయ్యే ఖర్చులు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం హబ్సిపూర్ గ్రామానికిచెందిన జోగుసాగర్ గాయపడిన విషయాన్ని తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్ల శ్రీనివాస్, అఖిల రాజ్ ఫౌండేషన్ మెంబర్లు ఇనుప రవి బిట్ల భాస్కర్, చెన్న రాజు, పుట్టరాజు, సాయి, గండికోట దేవరాజ్, కంకణాల చేంద్రం, కొమిరె నరేష్ బీమరి రాజు, ఎండీ షాదుల్, బండ చిన్న నర్సింలు, తౌడా నరేష్, పాల్గొన్నారు.

## మొక్కలే మానవ మనుగడకు ఆధారం

**కొండపాక, జూన్ 5, ప్రభాతవార్త :** మొక్కలు నాటి సంరక్షించినపుడే మానవ మనుగడ కొనసాగుతుందని సిద్దిపేట జిల్లా హరిత సేన ఇంచార్జి చెప్యాల రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం కొండపాక మండల హరిత సేన కోర్డినేటర్లు మహిపాల్‌రెడ్డి, దుర్గాప్రసాద్ అధ్వర్యం గురువారం తిమ్మారెడ్డిపల్లి పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం వల్లనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అనిల్ మొగిలి, అంబటి భానుగౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, పాండు గౌడ్, బాస్కర్, కనకసేన నందు తదితరులు పాల్గొన్నారు.

**అంకిరెడ్డిపల్లిలో...**

ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్ పిలుపునిచ్చారు. గురువారం అంకిరెడ్డిపల్లిలో పపంచ పర్యావరణాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేపర్ ప్లేట్లకు బదులుగా మోదుగు అకులతో తయారు చేసిన విస్తరకులను వాడాలని కోరారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. స్టీల్ ప్లేట్లను, మోదుగు అకులతో చేసిన విస్తరి అకులను వాడడంవల్ల మనం అరోగ్యంగా ఉంటామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి అంజయ్య, తాళ్లపల్లి రాజు, పంచాయతీ కార్యదర్శి, కారోబార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

## ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్ జూన్ 5,ప్రభాతవార్త:** భూసమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో భాగంగా ఈ నెల 3 నుంచి గ్రామాల్లోఅధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నందున ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా పాలన కొనసాగిస్తుందని పేర్కొంటూ ఇందులో భాగంగా భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం 2025 పేరుతో నూతన చట్టాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ సదస్సులో గ్రామస్థాయిలో నెలకొన్న భూ సమస్యలు, వివాదాలు గతంలో ధరణి చట్టంలో జరిగిన ఆక్రమాలు పరిశీలించి పరిష్కరించనున్నారని తెలిపారు. ఈ మేరకు షెడ్యూల్ ప్రకారం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో తప్పకుండా ప్రజలందరు పాల్గొని తమ భూ సమస్యలను రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు మీ భూ సమస్యలను పరిష్కరిస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు అండగా నిలిచేందుకే ఇందిరమ్మ ఇళ్లు : ఎమ్మెల్యే



లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 5, ప్రభాతవార్త :**

పేదలకు అండగా నిలబడి, వారికి నిలువ నీడ ఇవ్వాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, డిపిఓ యాదయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రెటరీ, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో కలిసి రోహిత్ రావు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయన్నారు. నియోజకవర్గంలో విద్యావైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో సదుపాయాలు కల్పిస్తూ ప్రజలలో మమేకమై పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ..ఇందిరమ్మ ఇళ్ల పథకం.. తీసుకొచ్చిందని ఇల్లు నిర్మించుకునే వారు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒకేసారి కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు. మేస్త్రీలను కూడా స్థానికంగా ఆయా గ్రామంలో ఉన్నవారినే ఎంపిక చేసుకుంటే ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఇంటి నిర్మాణంలో కావలసిన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రొసిడింగ్ పత్రం పొందినవారు వెంటనే పంచాయతీ సెక్రెటరీ సంప్రదించి మార్కింగ్ ముగ్గు పోసుకొని బేస్మెంట్ ప్రారంభించాలన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ స్థాయి దాటినతర్వాత లక్షరూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కనకదుర్గమ్మ విగ్రహానికి జలాభిషేకం చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## కెసిఆర్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

### -బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, జూన్ 5 (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో దేవాలయాలు ఎంతగానో అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పాములపర్తిలో నూతనంగా నిర్మించిన శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో కనకదుర్గమ్మ విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతాప్‌రెడ్డి హాజరై అమ్మవారికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ దేవతలకు పండుగలు చేసుకోవడం ఆనవాయితీ అని, పాములపర్తిలో కనకదుర్గమ్మతల్లి నూతన ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాండుగౌడ్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు పిట్ల సత్యనారాయణ, పిట్ల మహేష్, జుట్టు సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, చిన్నబోయిని లక్ష్మణ్, ఏడెల్లి మల్లేశం, సోమ వెంకటేష్, తాడెం గణేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును పరిశీలించిన ఆర్‌డిఓ

**కంది, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్దనూర్‌లో గురువారం నిర్వహించిన భూ భారతి రైతు సదస్సును ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి సదస్సుకు చేరుకున్న రైతులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు అందచేసిన ధరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి సమస్యలను అధికారులు పరిష్కరిస్తారన్నారు. రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపోను సందర్శించిన ఆర్ఎం

**జహీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఆర్టీసి డిపోను గురువారం మెదక్ రీజినల్ మేనేజర్ విజయభాస్కర్ సందర్శించారు. డిపోలోని ఆయా విభాగాలను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని డిపో ఆవరణలో ఆర్ఎం మొక్కలు నాటారు. కలిసి కట్టుగా సమిష్టితో పనులు చేసుకుంటే ఆర్టీసి అభివృద్ధి చెందుతుందని వివరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ టి స్వామి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, మెకానికల్ సూపర్‌వైజర్ తిరుమలేష్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎం విజయభాస్కర్

## పదవీ విరమణ వయస్సు పెంచొద్దు

### నిరుద్యోగులకు అన్యాయం చేయొద్దు

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 5, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం చేసిన తప్పిదం పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాలు నుండి 61 సంవత్సలకు పెంచడం సరికాదని పెరుమాండ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ వయస్సును పెంచడం ద్వారానే అనేకమంది నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని పెర్కొన్నారు. అదే విధంగా వేలాదిమంది ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుత ప్రభుత్వం పదవీ విరమణ వయస్సు పెంపు ఆలోచన విరమించుకొని నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. పదవి విరమణ ప్రయోజనాలు ఇవ్వాల్సి వస్తుందని విరమణ వయస్సును పెంచడం సరియైన పద్ధతి కాదన్నారు. ఉపాధ్యాయ సర్దుబాటుకు సంబంధించి అసంబద్ధంగా, అశాస్త్రీయంగా ఉన్నటువంటి ఉత్తర్వులను ఉపసంహరించాలన్నారు. ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమం పూర్తయిన తర్వాతనే సర్దుబాటు చేయాలని కోరారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా సర్దుబాటు చేయాలి, ఉద్యోగులకు పెన్షనర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఐదు డిఏలు పెండింగ్‌లో పెట్టినది మన తెలంగాణ రాష్ట్రమొక్కటే అన్నారు. వెంటనే ఐదు డీఏలను మంజూరు చేయాలి. పదవీ విరమణ పొందిన తర్వాత ఎలాంటి జీవిత భరోసా లేని సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలి. 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వం మెమో 57ను అనుసరించి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలి. జూన్ మాసం నుండే పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించి, వారికి సకాలంలో గౌరవ వేతనాలను ఇవ్వాలన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికే పాఠ్యపుస్తకాలు, అభ్యాస దీపికలు (వర్క్ షీట్స్), నోట్ బుక్స్ పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలన్నారు.

### పొద్దుతిరుగుడు కొనుగోలు చేసిన

## రైతులకు డబ్బులు వెంటనే చెల్లించాలి

### బిజెపి నాయకులు వేంకటేశం

**కోహెడ,జూన్ 5,ప్రభాతవార్త :** హుస్నాబాద్ సొసైటీ ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల నుంచి కొనుగోలు చేసిన పొద్దుతిరుగుడు పంట డబ్బులు వెంటనే చెల్లించాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వేంకటేశం డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ సొసైటీ ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల నుంచి పొద్దుతిరుగుడు పంట కొనుగోలు చేసి 15 రోజుల్లో మద్దతు ధర రూ.7200 చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం నెల 15 రోజులైన నేటికి డబ్బులు చెల్లించడం లేదన్నారు. పొద్దుతిరుగుడు పంట కొనుగోలు చేసి నెల రోజులు దాటిపోతున్న నేటికి డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు తిరిగి పంటలు సాగు పెట్టుబడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పొద్దుతిరుగుడు అమ్ముకున్న రైతులకు డబ్బులు చెల్లించేలా చూడాలన్నారు.

## ఆత్తారింటి ఆరళ్లతో అబల బలి

**చౌటకూరు, జూన్ 5, ప్రభాతవార్త:** అత్తారింటి ఆరళ్లకు అబల ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటకూరులో బుధవారం జరిగింది. పుల్‌కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతిపాటిల్ కథనం ప్రకారం...చౌటకూరు గ్రామానికి చెందిన దప్పు పోచయ్యకు అందోల్ మండలం సంగుపేట గ్రామానికి చెందిన కావేరి(23)తో గత సంవత్సరం ఆగస్టు మాసంలో వివాహం జరిగింది. నూతన దంపతుల దాంపత్యం 10 నెలలపాటు సవ్యంగా అన్యోనంగా సాగింది. వివాహం జరిగిన 3 నెలలకే కావేరి గర్భం దాల్చి గర్భస్రావం అయింది. రెండోసారి పక్షం రోజుల క్రితం మరోమారు కావేరి గర్భం దాల్చిన విషయం తెలుసుకుని ఆసుపత్రిలో చికిత్సలు అందించారు. గర్భంలో ఉన్న శిశువుకు హృదయ స్పందన లేదని, శిశువును గర్భంలో నుంచి తీసివేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. భర్త, అత్తమామ ఈ విషయమై కావేరితో తరుచూ సూటిపోటి మాటలతో మానసికంగా వేధించడం ప్రారంభించారు. అదనపు కట్నం తేవాలని అత్తింటివారు కావేరిపై వత్తిడి తెస్తుండటంతో జీవితంపై విరక్తి చెందిన కావేరి బుధవారం ఇంట్లోనే ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. భార్య ఉరి పెట్టుకున్నట్లు గమనించిన భర్త తలుపులు బద్దలు కొట్టి భార్యను సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్ కావేరి మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతురాలి తల్లి భూమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### అటవీ శాఖ రేంజర్ విద్యాసాగర్



రేంజర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**రామాయంపేట, జూన్ 5, ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు శక్తి వంతం లేకుండా కృషి చేయాలని రామాయంపేట అటవీశాఖ రేంజర్ విద్యాసాగర్ పిలుపునిచ్చారు... గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామాయంపేట మండలంలోని అక్కన్నపేట తోనిగండ్ల గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న పర్యాటక ఉద్యానవనములో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని కోరారు.. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులు చేస్తున్న సేవా నిరతిని ఆయన కొనియాడారు... అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పర్యావరణ పరిరక్షణ కోసం యువతి యువకులు, అన్ని వర్గాల ప్రజానికం మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ మనమందరం పర్యావరణ పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేసినప్పుడు దానికంటూ ఒక సార్థకత లభిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం పర్యావరణ దినోత్సవాన్ని పండగలాగ జరుపుకోవాలని సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ మాట్లాడుతూ సమాజంలో బాధ్యత కలిగిన ప్రతిఒక్కరు అడవుల రక్షణకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, కామారెడ్డి జిల్లా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జయపాల్ రెడ్డి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ గీత, అటవీ శాఖ సిబ్బంది ఆశ, కృష్ణ, లక్ష్మణ్, రామ నీల, మహేష్, ప్రశాంత్, వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ రామ్‌కుమార్‌తో పాటు విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

**విద్యార్థులకు అవగాహన...**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. వారిని అక్కన్నపేట అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ప్లాస్టిక్ నిర్మూలన, వన్యప్రాణుల సంరక్షణ, మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.

### అంగరంగ వైభవంగా

## సువర్చల హనుమత్ కళ్యాణం

### అంజనేయ నామస్మరణతో మార్మోగిన ఆలయం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లా కేంద్రంలోని మార్కెట్ చౌరస్తాలోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం శ్రీసువర్చల హనుమత్ కళ్యాణోత్సవం అంగరంగ వైభంగా జరిగింది. తెలంగాణలో 14 ఏళ్లక్రితం మొదటిసారి ప్రారంభమైన ఈ వినూత్న కళ్యాణం భక్తజన రంజకరంగా సాగింది. ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన ఉత్సవం మన్యుసూత్త మహాభిషేకం, అర్చన, హోమంతో సాగింది. అనంతరం స్వామివారి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. జైశ్రీరామ్, జైహనుమాన్ నినాదాలు మార్మోగాయి. మహిళలు మంగళ హారతులతో స్వామికి స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య కళ్యాణోత్సవం నిర్వహించారు.

**హనుమాన్ స్మరణం ముక్తికి మార్గం**

కళ్యాణోత్సవానికి నేతృత్వం వహించిన ప్రముఖ వేద పండితులు శేషఫణి మాట్లాడుతూ లోక కళ్యానార్థం, దేవతల ఆదేశం మేరకు బ్రహ్మాచారిగా ఉన్న హనుమంతుడు గురువైన సూర్యదేవుని మానసిక పుత్రిక సువర్చలా దేవిని కళ్యాణం చేసుకొని నవబ్రహ్మాగా మారాడని వివరించారు. అపూరూప కళ్యాణం తెలంగాణలో సిద్దిపేటలో జరగడం అద్భుతం అన్నారు. హనుమాన్ స్మరణ ముక్తికి మార్గం అన్నారు. ఈసందర్భంగా అమ్మవారికి మహిళలు ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉత్సవంలో అరవపల్లి రఘురామశర్మ, ఈవో రవికుమార్‌శర్మ, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, పూజారి రాంబహదూర్ ద్వివేది, ఉత్సవ నిర్వహకులు ఈశ్వర్ చరణ్, హరి, బాల మల్లేశం, అత్మరాములు, నరేష్, ధర్మపురి, చింత రాము, శ్రీధర్, గందె ఎల్లేషం, కటకం మోనయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేశ నాయక్ తండాలో అనర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

### రీ సర్వే చేసి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

**అక్కన్నపేట, జూన్ 5,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బుధవారం ఎంపిడివో కార్యాలయంలో పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలలో భాగంగా కేశనాయక్‌తండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపత్రాలను అర్హులైన వారికి ఇవ్వకుండా అనర్హులకే ఇచ్చారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఇల్లు ఉన్న వారికి భూస్వాములకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇల్లు లేక హుస్నాబాద్‌లో కిరాయికి ఉంటున్న గూడు లేని నిరుపేదలకు మాత్రం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదన్నారు. తండాలో తిరగి సర్వే నిర్వహించి అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు.

## పేద వధువుకు ఆర్థిక సహాయం అందజేత

**మిరుదొడ్డి, జూన్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అందె గ్రామానికి చెందిన పేద వధువు వివాహ నిమిత్తం గురువారం సెవెన్ హిల్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. పేదలను ఆదుకోవడంలోనే జీవితంలో నిజమైన తృప్తి లభిస్తుందని సెవెన్ హిల్స్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సెవెన్‌హిల్స్ టీచర్స్ అసోషియేషన్ ప్రతినిధులు జె.కిష్టయ్య, టి.శివలింగం, ఎ.రామచంద్రం, గ్రామస్తులు సూకూరి ప్రవీణ్, వంశీ పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతుల పాలిట చుట్టం

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 5, ప్రభాతవార్త :** భూ భారతి చట్టం రెవెన్యూసదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామిగౌడ్ తెలిపారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ కొత్త ఆర్ఓఆర్ భూ భారతి 2025 చట్టం రైతుల పాలిట చుట్టంలాగా పనిచేస్తుందన్నారు. తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈనెల 20వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూసదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రవిందర్, సురేష్, మల్లారెడ్డి, కూడా వెల్లి డైరెక్టర్ వెలుపుల యాదగిరి ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపరి రమేష్, బిఆర్ఎస్ నాయకుడు బోడోల్ల దేవరాజు, వెలుపుల నరసింహులు, గోపరి స్వామి, గొడుగుపల్లి బిక్షపతి, గోపరి యాదగిరి, ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిసేధించి పర్యావరణాన్ని కాపాడుకుందాం

### తహసీల్దార్ శ్యామ్

**కొండపాక, జూన్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మర్పడ్గలో గురువారం అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి వివిధ భూ సమస్యలపై 89 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్పెషల్ అఫీసర్, తహసీల్దార్ వై.శ్యామ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ పదార్థలను నిషేధించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకంవల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. విందులు, వినోదాల్లో ప్లాస్టిక్ ప్లేట్ల, గ్లాస్‌లకు బదులుగా మోదుగు అకులతో తయారుచేసిన విస్తరాకులను, లేదా స్టీల్ ప్లేట్లను, స్టీల్ గ్లాసులనే వాడాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను నిసేధించాలన్నారు. ప్రతి ఒక్కరు పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూసిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

**కొండపాక, జూన్ 5, ప్రభాతవార్త :** యూరియా వాడకాన్ని తగ్గించి నేలతల్లి అరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ శాస్త్రవేతలు డాక్టర్ శ్వేత, ఎ. సతీష్ రైతులకు సూచించారు. గురువారం దుద్దెడ రైతు వేదికలో రైతు ముంగిట శాస్త్రవేతలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాలం సాగుకు రైతులను సమయత్తం చేసేందుకే రైతు ముంగిట శాస్త్రవేతలు అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రసాయనికి ఎరువులను అవసరం మేరకు వాడాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల పాధ్యానం, ఎరువులు, పురుగు మందులు వాడకం. పంట మార్పిడి ప్రాముఖ్యత, వివిధపంటల్లో సాగు నీటిని అదాచేసే విధానం, ప్రత్యామ్నాయ పంటల వివరాలను, చెట్ల పెంపకంపై ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిన సమయంలో ఇచ్చిన రశీదును భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

## వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలి

**సిద్దిపేట అర్బన్, జూన్ 5,ప్రభాతవార్త :** రైతులు పంట చేలు ప్రారంభ దశలో వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు పాటించాలని శాస్త్రవేత్తలు సూచించారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాల, కిష్టాసాగర్ గ్రామాలలో పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ పుష్పజాలి, డాక్టర్ శివరాంనే మాట్లాడుతూ వరి పంటలో అధిక దిగుబడి నిచ్చే రకాలైన కెఎన్ఎం 1638, ఆర్ఎన్ఆర్ 15048, జెజెల్ 24423, కెఎన్ఎం 118, ఆర్ఎన్ఆర్ 28361 సాగు చేసుకోవాలన్నారు. రసాయన ఎరువులతో పాటు పచ్చిరొట్ట పంటలైన జిలుగు, జనుము, జీవన ఎరువులైనా పిఎస్‌బి వాడుతూ అధిక దిగుబడి సాధించాలన్నారు. ప్రకృతి సేంద్రీయ వ్యవసాయంలో జీవామృతం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ఎటువంటి సందేహాలు కలిగిన నివృత్తి చేయడానికి వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎఈఓ మీరా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వివిధ పంటలపై అవగాహన

**నర్సాపూర్ జూన్ 5, ప్రభాతవార్త:** వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి, మంతూర్ గ్రామాల్లో పర్యటించి రైతులకు వివిధ రకాల పంటల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వివిధ వరి పంట రకాల పంటల్లో పురుగులు తెగుళ్ల, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కలిగించారు. అంతేగాక వరిలో వాడే వివిధ యంత్రాలు, డ్రోన్ల ఉపయోగం వల్ల కలిగే లాభాల గురించి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వ్యవసాయ పథకాల గురించి వివరించారు. ఇందులో భాగంగా నేల ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల వలన కలిగే ప్రయోజనాలను రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్తలు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, ఎన్.బి.జి.ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ బసవరాజు, మండల వ్యవసాయ అధికారిణి దీపిక, ఏ ఈ ఓ లు లక్ష్మీ, దుర్గ ప్రసాద్, ఆత్మ బీటీఎం హరిత, ఏటీఎంలు హరీష్,సింధు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.


విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకుపోతున్న భక్తులు

## మెటల్‌కుంటలో నేత్రపర్వంగా విగ్రహాల ఊరేగింపు

**న్యాల్‌కల్, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం నేత్రపర్వంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 7వ తేదీ వరకు ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గురువారం గణపతి, గోవు పూజలతో ప్రారంభమైన ధ్వజారోహణం, అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, మాతృక గౌరిపూజ, రుత్విక వర్ణము, మండప దేవత పూజ, అగ్ని ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందంగా అలంకరించి వాహనంలో ఆయా ప్రంతాల నుంచి తీసుకువచ్చి విగ్రహాలను ప్రతిష్టించుకుని భక్తులు భజనలు చేస్తూ ఆలయం వరకు ఊరేగింపుగా చేరుకున్నారు. ఊరగింపుగా ఆలయానికి తీసుకువచ్చిన దేవతా మూర్తుల విగ్రహాలను ధన్యాదివాసం, జలాఇవాసం,హవనములు నిర్వహించి హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ


ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సిడిసి చైర్మన రామ్‌రెడ్డి

**సదాశివపేట, జూన్ 5, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని సిడిసి చైర్మన్ గడీల రామ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆరూర్, మాచిరెడ్డిపల్లి గ్రామంల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రామ్‌రెడ్డి భూమి పూజనిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి, డిఈ మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మణిక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యేసయ్య, నాయకులు ఒట్టు శ్రీనివాస్, జగన్, సురేష్, ఇందిరమ్మ కమిటి బాధ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ నాయక్ తండాలో గ్రామసభ

**సిర్గాపూర్, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మణ్‌నాయక్ తండాలో గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం సోషల్ ఆడిట్‌పై గ్రామ సభను నిర్వహించారు. గ్రామ ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఉపాధి పనులపై చర్చించారు.కార్యక్రమంలో ఉపాధి హామి ఏపిఓ బస్వరాజ్, ఎస్ఆర్‌పి రాజు, కార్యదర్శి బ్రహ్మం, సాంకేతిక నాయకులు కృష్ణ, ఎస్ఆర్‌పి, టిఎలు పాల్గొన్నారు.

## ఒక్క ఓటుతో చుక్కా గెలుపు

### -మహీంద్రాలో సిఐటియు విజయోత్సవ సంబరాలు


చుక్కా రాములును అభినందిస్తున్న కార్మికులు

**జహీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని మహీంద్రా అండ్ మహీంద్రా ఆటో మోటివ్ కర్మాగారంలో గురువారం నువ్వా నేనా అన్నట్లుగా జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో సిఐటియు అభ్యర్థి చుక్కా రాములు ఒక్క ఓటు ఆధిక్యంతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. గురువారం జరిగిన ఎన్నికల్లో 543 ఓట్లకు గాను 539 మంది కార్మికులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు పూర్వగా సిఐటియు అభ్యర్థి చుక్కా రాములుకు 370 మంది కార్మికులు తమ ఓటుతో మద్దతు పలుకగా ఐఎన్టీయుసి అభ్యర్థి జానకి ప్రసాద్‌కు 369 ఓట్లు పోలవడంతో చుక్కా రాములు జానకిప్రసాద్‌పై ఒక్క ఓటుతో విజయం సాధించారు. విజయం సాధించిన సిఐటియు అభ్యర్థి చుక్కా రాములుకు కార్మికులు అభినందనలు తెలిపి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులుబీరం మల్లేశం, మహిపాల్, రాజిరెడ్డి, కనకారెడ్డిడ,సాయిలు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా శిక్షణ


యోగా శిక్షణ ఇస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆదేశానుసారం జరుగుతున్న యోగపై అవగాహన, శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, మెప్మాలకు శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో యోగా ప్రొటోకాల్ గురించి వివరించారు. కార్యక్రమంలో ధ్యానంతోపాటు ప్రాణాయామంలోని ఉజ్జయి, భస్త్రిక, శీతలి ప్రాణాయామాలు, సిద్ధాసనం, పద్మాసనం వంటి ఆసనాలపై శిక్షణను ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ కోనాపూర్ గ్రామ అధ్యక్షుడిగా గడ్డం సురేష్

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 5,ప్రభాతవార్త :** రామాయంపేట మండలం కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా గడ్డం సురేష్ నియామకమయ్యారు. గురువారం గ్రామ కమిటీని నియమించారు. ప్రధాన కార్యదర్శిగా కరికి రాజు, ఉపాధ్యక్షులుగా మంద నర్సింలు, కోశాధికారి నేనావత్ బన్సీలాల్, సలహాదారులుగా నందు మైపాల్‌రెడ్డిలను నియమించారు. నూతన కమిటీని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పార్టీ అలోపేతం కోసం కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి సతీష్, జిల్లా నాయకులు సాగర్, మామిడి సిద్ధిరాములు పాల్గొన్నారు.


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు


గుమ్మడిలలో మొక్కలు నాటిన ఎంపీడీవో ఉమాదేవి


బీహెచ్‌ఈఎల్‌లో గ్రీన్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో...


గజ్వేల్‌లోని కల్పకవనంలో మొక్కలు నాటుతున్న దృశ్యం


గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు


సిద్దిపేటలో పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**గుమ్మడిదల జూన్ 5(ప్రభాతవార్త) :** ప్రపంచ పర్యావ రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమాదేవి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో కొద్దిపాటి స్థలంలో అయినా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో సుభాష్, ప్రజా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

**బీహెచ్‌ఈఎల్‌లో...**

**రామచంద్రాపురం, జూన్ 5, ప్రభాతవార్త:** బీహెచ్‌ఈఎల్‌లో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. హెచ్ఎస్ఈ విభాగం అడ్మినిస్ట్రేషన్ భవనం సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి చాచా నెహ్రూ ఉద్యాన్ పార్క్ వరకు గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. పర్యావరణ సంబంధిత బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు.కార్యక్రమంలో కర్మాగారం మేనేజర్ విజయసాగర్, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

**తెల్లాపూర్‌లో...**

**రామచంద్రాపురం, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ ఎం.సంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు కార్యాలయ ఆవరణలో, రేడి యల్ రోడ్డు 7లో మొక్కలు నాటారు. పర్యావర ణాన్ని రక్షించండి, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మి ద్దాం నినాదాలతో మహిళా సంఘాల బాధ్యులు, తెలంగాణ నైబర్‌హుడ్ అసోసియేషన్(టీనా), మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ కార్యాలయం నుంచి గద్దర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ టీనా అధ్యక్షులు రమణ, ఆర్‌డబ్ల్యుఎ సంఘాల సభ్యులు రామణ రావు, దీప్తి, వందన్, మున్సిపల్ డిఈఈ సత్య నారాయణ, ఏఈఈ సాయి మౌనిక, మున్సిపల్ ఆర్వో వెంకట రామయ్య, మేనేజర్ అఖిల్ కుమార్, ఎస్‌హెచ్‌జి ఆర్‌పిలు, సభ్యులు, ఎన్‌జిఓలు, పారిశుద్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**

**పెద్దశంకరంపేట, జూన్ 5, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మండల మాజీఅధ్యక్షుడు కోణం విఠల్, బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో బిజెపి నాయకులు మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షి ంచాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు ఎం.కృష్ణ, సుభాష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్ కల్పకవనం పార్కులో...**

**గజ్వేల్ టౌన్, జూన్ 5 (ప్రభాతవార్త):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురు వారం గజ్వేల్ కల్పకవనంపార్కులో గజ్వేల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వినాయక్ ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు, కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి పెను భూతంగా మారిన ప్లాస్టిక్ ప్రతి ఒక్కరూ వాడటం మానేయాలని, మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పవన్‌కుమార్, డిఆర్ఓ అర్జున్, బాలేషం, ప్రసాద్, కిషోర్, ఐలయ్య, వాసవీ క్లబ్ సభ్యులు గంగిశెట్టి వెంకటేశం, సిద్ది నవీన్, కాశినాథ్, సిద్ది రాంచంద్రం, గంగిశెట్టి ఉమేష్, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ, విక్రాంత్, బుద్ద శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

**పర్యావరణంపై అవగాహన ర్యాలీ**

**గజ్వేల్ టౌన్, జూన్ 5 (ప్రభాతవార్త):** వంద రోజుల కార్యాచరణ-ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 4వ రోజు గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఇందిరాగాంధీ చౌరస్తా నుండి జగదేవ్‌పూర్ రోడ్డు వరకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పర్యావరణంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ముత్రాజ్‌పల్లిలోని బరి చెరువు వద్ద వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్ఓ, ఆర్ఐ, సానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యాలయ అధికారులు, వార్డు ఆఫీసర్, మెప్మా ఆర్‌పిలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**సిద్దిపేటలో...**

**సిద్దిపేట రూరల్, జూన్ 5, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని క్రాంతి హైస్కూల్ చైర్మన్ అర్పిత భగవాన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. అనంతరం బిజెఆర్ చౌరస్తాలో విద్యార్థులు పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పాఠశాల ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్‌పాల్గొని పర్యావరణ పరిరక్షణపై పలు సూచనలు చేశారు. అనంతరం సిద్దిపేట అర్బన్ పార్కులో జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సందీప్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత సీడ్ బాల్స్ ప్లాంటేషన్ చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమారస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


పెద్దశంకరంపేటలో మొక్కలు నాటుతున్న బిజెపి నేతలు


గుండ్ల మాచునూర్ లో ఏర్పాటు చేసిన పరికరాలు

## కాలుష్య పరిశ్రమలపై చర్యలకు కార్యాచరణ

### వాయు నాణ్యత కొలత పరికరాల ఏర్పాటు

**హత్నూర, జూన్ 5 ప్రభాతవార్త:** మండలంలోని పరిశ్రమల ద్వారా వెలువడుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు రాష్ట్ర కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాచరణ చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించి కాలుష్యా పరిమనాన్ని పసిగట్టేందుకు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేస్తున్నారు. వారంరోజులపాటు ఏర్పాటుచేసిన ఈపరికరాల ద్వారా సేకరించిన సమాచారంతో పరిశ్రమలపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతుంది ఇందుకు సంబంధించి హత్నూర మండలంలోని గుండ్ల మాచనూర్ పంచాయితీ కార్యాలయం పైన, గుండ్ల మాచ్నూర్, బోరపట్ల గ్రామాల పరిధిలోని నాలుగు పరిశ్రమలలో కూడా వాయు నాణ్యత కొలత పరికరం ను ఏర్పాటు చేశారు.దీని ద్వారా పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యంలో ఎంత మేరకు కాలుష్యం శాతం ఉందో గుర్తించేందుకు ఆస్కారం ఏర్పడుతుందని సంబంధిత శాఖల అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే హత్నూర మండలంలో ఏర్పాటు చేసిన పరిశ్రమల ద్వారా కాలుష్యం అధికంగా పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదులుచేశారు అయినప్పటికీ కాలుష్య నియంత్రణలో ఎలాంటి మార్పులు కనిపించకపోవడంతో రాష్ట్ర కాలుశ్యా నియంత్రణ మండలి అధికారులతో, పాటు జాతీయ కాలుష్య నియంత్ర మండలికి కూడా స్థానికులు ఫిర్యాదులు చేశారు. వారం రోజుల క్రితం మండలంలోని పరిశ్రమలలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించిన పలువురు శాస్త్రవేత్తలు తనిఖీలు నిర్వహించారు., గత వారం రోజులలో రెండుసార్లు తనిఖీలు నిర్వహించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు... వారం రోజు ఇలా పాటు ఏర్పాటు చేసిన ఈ పరికరాల ద్వారా వచ్చిన సమాచారాన్ని మెంబర్ సెక్రెటరీ కి అందజేయడంతో పాటు కేంద్ర మండలకి కూడా సమాచారం అందజేస్తారు. నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈ విషయమై పిసిబి ఈఈ గీత మాట్లాడుతూ మండలంలోని పరిశ్రమల ద్వారా ఏర్పడుతున్న కాలుష్యంపై సైంటిస్టులు పరిశోధన చేస్తున్నారని అన్నారు.

## ఘనంగా బోరంచ నల్లపోచమ్మ జాతర ఉత్సవాలు

**మనూర్, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచలో కొలువున్న శ్రీ బోరంచ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో 7 వారాల జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం 6వ వారం జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆలయ అర్చకులు వేద మంత్రాల వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాల్లో ఎస్ఐ శంకరయ్య తన సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్య, ప్రవీణ్ స్వామిలు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ఏర్పాటును విరమించుకోవాలి

**గుమ్మడిదల, జూన్ 5(ప్రభాతవార్త):** ప్యారానగర్ డంపింగ్ యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం అన్యాయమని నల్లవల్లి రైతు జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామ శివారులో ఏర్పాటు కాబోతున్న డంపింగ్ యార్డును ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారానికి 121వ రోజుకు చేరుకున్నాయి. అనుమతులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైతు జేఏసీ నాయకులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు మహిళలు

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరణ

**సదాశివపేట, జూన్ 5, ప్రభాతవార్త:** భూ భారతి చట్టంతో భూ సమస్యలకు రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపనున్నారని సిడిసి చైర్మన్ గడిల రామ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆరూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రామ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఓ లక్ష్మి, డిఈ మాధవరెడ్డి, ఏఈ రేష్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన్న, నాయకులు, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు ఒగ్గు శ్రీనివాస్, మధు, మేదరి విఠల్, మాణయ, సదాశివుడు, రైతులు పాల్గొన్నారు.

**సరాఫ్‌పల్లిలో...**

**చౌటకూరు, జూన్ 5, ప్రభాతవార్త:** భూ భారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం అవుతాయని అందోల్-జోగిపేట ఆర్‌డిఓ పాండు అన్నారు. గురువారం మండల పరిధిలోని సరాఫ్‌పల్లిలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో పాండు పాల్గొని రైతులు అందేసిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ భూమి సమస్యల వివరాలను పూర్తిగా నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ధరఖాస్తును రూపొందించినట్లు పేర్కొన్నారు. పట్టా, ఇనా, లావుణి, సీలింగ్, ప్రభుత్వ, భూధాన్, పోడు భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలపై రైతులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 11వ తేదీవరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**పుల్‌కల్ మండలంలో...**

పుల్‌కల్ మండలంలోని పోచారం, బస్వాపూర్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో తహసీల్దార్ కృష్ణ పాల్గొని రైతులు అందచేసిన దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ సంధ్యారాణి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, సతీష్, సిబ్బంది మాధవి, మనోహర్, లక్ష్మణ్, నవన్, నర్సింలు, రైతులు పాల్గొన్నారు.

**గోసాయిపల్లిలో...**

**సిర్గాపూర్, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోసాయిపల్లిలో గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో రైతులు అందజేసిన ధరఖాస్తులను అధికారులు స్వీకరించారు. భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రోగ్రాం టీం అధికారి మదన్ అన్నారు. రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్‌లు, టీం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

**రానాపూర్‌లో...**

**మనూర్, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రానాపూర్‌లో గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. సదస్సులో రైతులు అందచేసిన దరఖాస్తులను తహసీల్దార్ అనిత అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనిత మాట్లాడుతూ రైతులు అందచేసిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్‌న ఖాజామైనోద్దిన్, గోపాల్, జైపాల్, విఠల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**జహీరాబాద్ మండలంలో...**

**జహీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ దశరత్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పస్తాపూర్, తమ్మడపల్లి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి రైతులు అందచేసిన ధరఖాస్తులను అధికారులు స్వీకరించారు. రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందిన ధరఖాస్తులను పరిశీలించి ఆగస్టు 15వ తారీఖు వరకు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కే కృపాదానము, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి

**పెద్దశంకరంపేట, జూన్ 5, ప్రభాతవార్త**

రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసు కోవాలని ఇంఛార్జి వ్యవసాయ అధికారి కృష్ణ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేటలో ధనలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణంలో రైతులకు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తనాల ప్యాకిట్లపై వివరాలు, తయారు, తేదీ, లాట్నంబర్ వివరాలు తీసుకోవడంతోపాటు రశీదులు జాగ్రత్త పర్చుకోవాలన్నారు. డీలర్లు తమ ఎరువులు, విత్తనాల వివరాలను స్టాక్ బోర్డులో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీలర్ హరికిషన్, వంశీ, రైతులు శ్రీనివాస్, ప్రతాప్రెడ్డి తదితరులున్నారు.

# ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలి

## మండలంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

**సిర్గాపూర్, జూన్ 5, ప్రభాతవార్త:** దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ(డిడిఎస్), కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని వాసర్, సూర్య, చందర్ తండాలలో వికిసత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సి వరప్రసాద్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సాంకేతికత విస్తరణ, రైతుల అవగాహన పెంపు, ప్రభుత్వ పథకాలను చేరవేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ చిరుధాన్యాల పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ డి సేవ నాయక్ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు, వారి ప్రయోజనం, వాటిలో ఉండే పోషకాల గురించి వివరిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై వివరించారు. రానున్న రోజుల్లో చిరుధాన్యాలకు మంచి డిమాండ్ ఉంటుందని, రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించి ఆర్థికంగా లబ్దిపొందాలని సూచించారు. ఏడిఎ నూతన్ ప్రసాద్ మాట్లాడుతూ భాస్వరం నిల్వలు అధికంగా ఉన్న భూముల్లో పండించే కంది, సోయ, పత్తిలాంటి పంటలకు ఎరువులను, పురుగుమందులను యోతాదుకు మించి వాడకూడదన్నారు. రైతులు స్పిక్ డిఏపి కోసం వేచి చూడకుండా ఇతర కంపెనీల డిఏపిని సైతం వాడుకోవచ్చని, ఆ ఎరువుల్లో సైతం సమాన పోషకాలు



వాసర్ తండాలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం దృశ్యం

ఉంటాయన్నారు. పంట మార్పిడి పద్ధతులు, విత్తన శుద్ధి పాటించాలన్నారు. మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ మాట్లాడుతు రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను చేసుకోవాలన్నారు. రైతులు విధిగా మట్టి పరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా పంటలను సాగు చేసుకోవాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొన్నప్పుడు పొందే రశీదులను పంట చేతికి అందేవరకు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో డిడిఎస్ కెవికె శాస్త్రవేత్తలు జి.శైలజ, వి.రమేష్, ఎం.హేమలత, ఫాం మేనేజర్ శ్రీకాంత్, సిబ్బంది లక్ష్మణ్, సీడ్ ఎన్జీఓ మేనేజర్ శేఖర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.